ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 23.12.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్థిక పెట్టుబడులు, వృద్ధికి భద్రతే కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. 'సమృద్ధ భారత్ ' నిర్మాణానికి 'సురక్షిత భారత్ ' నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు.
2. చౌదరి చరణ్ సింగ్ తన జీవితాన్ని సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమానికి, వ్యవసాయ ప్రగతికి, రైతుల శ్రేయస్సుకు అంకితం చేశారని మోదీ పేర్కొన్నారు.
3. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడుల కు నిరసగా ఈరోజు న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద విశ్వ హిందూ పరిషత్ , బజరంగ్ దళ్ సహా, పలు సంస్థలు ఆందోళన చేశాయి.
4. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఈరోజు దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని ... భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్ ' జారీ చేసింది.

President Murmu

ఆర్థిక పెట్టుబడులు, వృద్ధికి భద్రతే కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. 'సమృద్ధ భారత్ ' నిర్మాణానికి 'సురక్షిత భారత్ ' నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 38వ ఇంటెలిజెన్స్ బ్యూరో శతాబ్ది ఎండోమెంట్ కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడారు. భారత్ భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోందని రాష్ట్రపతి చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు, ఉగ్రవాదం, తిరుగుబాట్లు, మతపరమైన వివాదాలు వంటివి భద్రతాపరమైన ఆందోళనలను పెంచుతున్నాయని తెలిపారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు కూడా భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా భద్రత లోపిస్తే, దాని ఆర్థిక ప్రభావం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా దేశమంతటా ఉంటుందని ఆమె ఉద్ఘటించారు.

( బైట్)

దేశంలో నక్సలిజం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకుందని, అంతర్గత భద్రతా రంగంలో దళాలు , సంస్థలు చేపట్టిన చర్యలే తీవ్రవాద నిర్మూలనకు కారణమని పేర్కొన్నారు. అన్ని వర్గాల నమ్మకాన్ని గెలుచుకోవడానికి అనేక కార్యక్రమాల ద్వారా సమగ్రమైన విధానాన్ని అనుసరించినట్లు తెలిపారు. గిరిజన, మారుమూల ప్రాంతాలలో సామాజిక-ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా

ప్రోత్సహించడం వల్ల , తీవ్రవాదులు, తిరుగుబాటుదారుల నుండి ప్రజలను కాపాడటంలో మంచి ఫలితాలు వచ్చాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ( బైట్)

## NATIONAL FARMERS' DAY

ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ఈ రోజు ను రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నారు. దేశ పురోగతి కి దోహదపడడంలో రైతులు అందిస్తున్న కీలక పాత్రను గుర్తించడానికి ఈ రోజును పాటిస్తారు.

**NSD**

---------------------------

## PM - CHARAN SINGH

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మాజీ ప్రధాన మంత్రి భారతరత్న చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. చౌదరి చరణ్ సింగ్ తన జీవితాన్ని సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమానికి , వ్యవసాయ ప్రగతికి, రైతుల శ్రేయస్సుకు అంకితం చేశారని సామాజిక మాద్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. దేశ నిర్మాణానికి ఆయన చేసిన సేవలను దేశం ఎ న్నటికీ మర్చిపోదని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

---------------------------

## NATIONAL FARMERS' DAY

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ - చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌహాన్... చౌదరి చరణ్ సింగ్ తన జీవితాంతం రైతుల సంక్షేమానికి కృషి

చేశారని, అభివృద్ధి చెందిన , ఆత్మనిర్భర భారత్ నిర్మాణంలో ఆయన ఆలోచనలు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు.

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి దేశ అన్నదాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

DELHI PROTEST-BANGLADESH ATROCITIES

బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడులు , దీపు చంద్ర దాస్ హత్యకు నిరసనగా ఈరోజు న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ సహా, పలు సంస్థలు నిరసన తెలిపాయి. దీంతో హైకమిషన్ వెలుపల పోలీసులు మూడు అంచెల బారికేడ్లతో మూసివేసి , భద్రతను పెంచారు. పోలీసు , పారామిలిటరీ బలగాలను మోహరించా యి. బంగ్లాదేశ్‌లో మారుతున్న పరిస్థితిపై భారత్ నిశితంగా గమనిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత హైకమిషన్ అధికారులు బంగ్లాదేశ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని , మైనారిటీలపై జరుగుతున్న దాడుల పట్ల తమ వైఖరిని వారికి తెలియజేశారని పేర్కొంది. దీపు చంద్ర దాస్‌ను దారుణంగా హత్య చేసిన నిందితులను న్యాయస్థానం ముందు నిలబెట్టాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.

NSD

Bjp -Rahul gandhi

విదేశాలలో భారతదేశ  గౌరవాన్ని దిగజార్చేలా చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు గుప్పించింది. న్యూఢిల్లీలో ఈరోజు పాత్రికేయుల సమావేశంలో బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఇటీవలి కాలంలో దేశ ప్రతిష్టను దెబ్బతీసే వ్యాఖ్యలను    ,  విదేశాలలో  చేశారని ఆరోపించారు. వాస్తవ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సమంజసం కాదని పూనావాలా అన్నారు.

బైట్-షెహజాద్

భారత్   లో తయారీ రంగం క్షీణించిందనే గాంధీ ఆరోపణలపై స్పందిస్తూ          .. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశం ఆరు రెట్లు వృద్ధిని నమోదు చేసిందని పేర్కొన్నారు. ఇటీవలి   కాలంలో ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతులు ఎనిమిది రెట్లు పెరిగాయని పూనావాలా తెలిపారు.

NSD

ISRO-BLUEBIRD BLOCK-2

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ  , న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్   కలిసి రేపు ఉదయం 08:54 గంటలకు LVM3-M6 మిషన్, బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నాయి. ఈ ప్రయోగం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని రెండవ ప్రయోగ వేదిక నుండి జరుగనుంది.

భారతదేశపు అత్యంత శక్తివంతమైన ప్రయోగ వాహనమైన LVM3ని ఈ మిషన్‌లో ఉపయోగించనున్నారు. ఈ మిషన్ తక్కువ ఖర్చుతో కూడిన వాణిజ్య అంతరిక్ష ప్రయోగాలలో ,భారతదేశ రికార్డును మరింత బలోపేతం చేస్తుంది. బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని AST స్పేస్‌మొబైల్ అభివృద్ధి చేసింది. అంతరిక్షం నుండి నేరుగా మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించడానికి రూపొందించబడింది. ఈ ఉపగ్రహం సాధారణ స్మార్ట్‌ఫోన్‌లలో 4G, 5G సేవలకు సపోర్ట్ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. మారుమూల ప్రాంతాలు , సరిగా సేవలు అందని ప్రాంతాలలో ప్రజలకు కనెక్టివిటీని మెరుగుపరచడానికి, ఈ మిషన్ ప్రయోజనకరంగా ఉంటుంది.

Nsd

Vice president cp radhakrishna

మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. దేశ నిర్మాణానికి మాజీ ప్రధానమంత్రి చేసిన కృషి ఇప్పటికీ దేశానికి మార్గదర్శక శక్తిగా నిలుస్తుందని సామజిక మాధ్యమంలో పేర్కొన్నారు. పీవీ నరసింహారావు గారు దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడని అభివర్ణించారు. ఆయన నాయకత్వం , ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తెలిపారు.

Nsd

PM-GOYAL FTA

భారతదేశం-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం , చారిత్రాత్మక మైలురాయి అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ప్రశంసించారు. ఈ సదస్సు మొట్టమొదటి మహిళా నేతృత్వంలో జరిగిన సమావేశమన్నారు. ఈ సదస్సుపై వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాసిన కథనం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. FTAలు సుంకాల తగ్గింపులకు మించి , ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి , లక్షలాది మంది జీవితాలను మెరుగుపరచడానికి దోహదపడతాయని ప్రధానమంత్రి చెప్పారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ముగిసిన 7వ వాణిజ్య ఒప్పందంగా భారతదేశం-న్యూజిలాండ్ ఘంత సదస్సు నిలిచిందని , ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యాలను విస్తరించడానికి సహాయపడుతుందని వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్ పేర్కొన్నారు.

## PESA-MAHOTSAV

పంచాయతీల చట్టం 1996 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో రెండు రోజుల పెసా మహోత్సవాన్ని ప్రారంభించింది.

పెసా చట్టం పంచాయతీ రాజ్ సంస్థలను షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరించడం ద్వారా స్థానిక స్వపరిపాలనలో గ్రామ సభల పాత్రను బలోపేతం చేయడం ద్వారా గిరిజన వర్గాలకు సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చట్టంపై

అవగాహన కల్పించడానికి , ఈ ప్రాంతాలలో గ్రామ పంచాయతీల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ముక్తా శేఖర్ మీడియాతో మాట్లాడుతూ.... గిరిజన సంస్కృతిని, స్థానిక అభివృద్ధిలో గ్రామ సభల పాత్రను గుర్తించడానికి ఈ మహోత్సవం ఒక వేదికను అందిస్తుందని అన్నారు.

**NSD**

IMD weather

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈరోజు దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని ఆ ప్రాంతాల్లో భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్ ' జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కూడా ఇవే పరిస్థితులు ఉంటాయని తెలిపింది.

హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిత్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్ ప్రాంతాల్లోను పొగమంచు పరిస్థితులే ఉంటాయని భావి స్తోంది. వీటితో పాటు , బీహార్ రాష్ట్రంలో తీవ్రమైన చలి కొనసాగే అవకాశం ఉందని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

NSD

**GAURAV** **EP-I**

**23.12.2025**

**DETAILED STOCKS**

Benchmark domestic equity indices, the Sensex and the Nifty, ended

on a mixed note in a choppy trade today. Both indices swung between gains and losses throughout the session and ultimately settled nearly unchanged. The Sensex dipped 43 points, to close at 85 thousand 525 while the Nifty eked out a marginal gain of five points, to settle at 26 thousand 177. The broader market indices at the Bombay Stock Exchange closed in positive zone. The Mid-Cap index settled nearly flat and the Small-Cap index rose almost 0.4 per cent.

In the Sensex pack, 17 out of 30 companies edged downward. Among the top laggards, Infosys plummeted over 1.2 per cent, Bharti Airtel lost more than 1.1 per cent and Adani Ports as well as Sun Pharma both fell over 0.9 percent. In the top gainers, ITC surged almost 1.3 per cent, Ultra Tech Cement  rose over 1.2 per cent and Tata Motors Passenger Vehicles limited added 1.1 per cent.

Across sectoral indices at the BSE, 14 out of 22 sectors registered gains. Among the top gainers, Commodities rose nearly 0.7 per cent, Utilities climbed 0.6 per cent and Metal added half a per cent. Among the top laggards, IT as well as Focused IT dropped 0.7 per cent, PSU Bank lost over 0.3 per cent and Healthcare as well as Realty fell more than 0.2 per cent.

The overall market breadth at the BSE was positive, as shares of 2,292 companies advanced, 1,892 declined, and 181 remained unchanged.

**<><>**

**AYUSHI/MM/1706 HRS**

**GAURAV** **EP I**

**23.12.25**

**REV CHOUHAN-FARMERS DAY**

Union Minister for Agriculture and Farmers' Welfare Shivraj Singh Chouhan, has termed the recently enacted Viksit Bharat - Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) Act, as a historic initiative aimed at advancing the welfare of farmers and workers. The Minister said this during his virtual interaction with farmers across the country on the occasion of National Farmer's Day. During this, Mr Chouhan asserted that strong provisions have been incorporated in the Act for the welfare of the farmers and workers. He said, the new Act has further strengthened the previously implemented Mahatma Gandhi National Rural Employment Guarantee Act, MGNREGA. The Viksit Bharat G RAM G Act, will ensure availability of farm labour during peak agricultural seasons. During the interaction, Mr Chouhan highlighted that the number of wage employment days has been increased to one hundred and twenty-five days, from earlier hundred days. **He informed that this year, an amount of over one lakh 51 thousand crore rupees has been proposed under it.**

**( Byte- Shivraj Singh Chouhan)**

**https://x.com/i/status/2003442444172755405**

**<><>ANAND/ANKIT/1813 HRS**

**GAURAV** **EP-I**

**23.12.2025**

**VP- NARASIMHA RAO**

Vice-President C P Radhakrishnan today paid tribute to Former Prime Minister P. V. Narasimha Rao on his death anniversary. In a social media post, the Vice-President said that the former Prime Minister's contributions to nation-building remain a guiding force for the nation. Mr Radhakrishnan described him as a visionary statesman and reformer whose leadership ushered in far-reaching economic reforms.

**<><>RISHU/SUPARNA/1601 HRS**

**NEELAM DP-I**

**23.12.2025**

**REV. IMD WEATHER**

India Meteorolgical Department (IMD) has issued an orange color warning for dense to very dense **fog** over Delhi, Haryana, Chandigarh, Punjab and Uttar Pradesh today. The Met Department also predicted dense fog conditions over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura, Odisha and Uttarakhand today. Similar conditions are expected over Himachal Pradesh, Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, and Muzaffarabad. Further, cold day conditions are also expected over Bihar.

**<><>BHANU/1240**

**NEELAM DP-I**

**23.12.2025**

**DELHI PROTEST-BANGLADESH ATROCITIES**

Several organisations, including Vishwa Hindu Parishad and Bajrang Dal today protested outside the Bangladesh High Commission in New Delhi

over the atrocities against minority Hindus in Bangladesh and the mob lynching of Dipu Chandra Das. Security has been increased outside the High Commission and the area has been secured with three layers of barricading, with force from the police and paramilitary deployed in the area.

Meanwhile, the Ministry of External Affairs has said that India continues to keep a close watch on the evolving situation in Bangladesh. It said, officials of the Indian High Commission remain in touch with Bangladesh authorities and have conveyed to them strong concerns at the attacks on minorities. MEA has also urged that the perpetrators of the barbaric killing of Dipu Chandra Das be brought to justice.

**<><>ANUPAM/1252**